ప్రభాత
# ఉదయం
తెలుగు దినపత్రిక

**రిపోర్టర్లు కావలెను**

అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా రిపోర్టర్లు కావలెను.

ఉదయం

సంప్రదించండి
ఫోన్: 93910 89608

సంపుటి: 4 | సంచిక: 182 | పేజీలు: 4 | వెల: రూ.3/- | శుక్రవారం 9 అక్టోబర్ 2026 | ఎడిటర్: ఎం.దామోదర్ రెడ్డి

# గల్లీ నుంచి ఢిల్లీ వరకూ పోరాటం తప్పదు



**అధికారం కోసమే మోడీ కుట్రలు**

**దేశంలో ఓటు హక్కు ఉన్నవారు, లేనివారు రెండు వర్గాలుగా విభజన**

**ఢిల్లీ ఇండియా కూటమి నిరసనలో రేవంత్ రెడ్డి**

**న్యూఢిల్లీ, అక్టోబర్ 8 (ప్రభాత ఉదయం)**

ఓటమి భయంతోనే బీజేపీ దేశంలోని పేదల ఓటు హక్కును హరించాలని కుట్ర చేస్తోందని తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి తీవ్ర ఆరోపణలు చేశారు. పేదలు, దళితులు, గిరిజనులు, ఓబీసీలు, మైనారిటీలు బీజేపీకి వ్యతిరేకంగా మారడంతో ఆ పార్టీ భయపడుతోందని, అందుకే వారి ఓట్లను దొంగిలించాలని చూస్తోందని ఆయన ధ్వజమెత్తారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ఢిల్లీలో ఇండియా కూటమి చేపట్టిన నిరసనలో రేవంత్ రెడ్డి వరుసగా రెండో రోజు పాల్గొన్నారు. గురువారం రాజ్‌ఘాట్ వద్ద లోకసేభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ఇతర ఇండియా కూటమి నేతలతో కలిసి ఆయన ధర్నాలో కూర్చున్నారు. ఈ సందర్భంగా సీఎం కార్యాలయం విడుదల చేసిన ప్రకటనలో రేవంత్ రెడ్డి బీజేపీపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. "మతం, కులం, ప్రాంతం, భాష పేరుతో భారతీయులను విభజించడానికి బీజేపీ ప్రయత్నించింది. ప్రతిపక్షాలను బలహీనపరిచేందుకు, సంస్థలను నిర్వీర్యం చేసేందుకు కేంద్ర ఏజెన్సీలను దుర్వినియోగం చేసింది. ఇప్పుడు ఓటమి ఖాయమని తేలడంతో ఓటు హక్కు ఉన్నవారు, ఓటు చోరీకి గురైన వారు అంటూ దేశాన్ని రెండు వర్గాలుగా విభజిస్తోంది" అని ఆయన పేర్కొన్నారు. సుమారు 13 కోట్ల మంది పౌరుల ఓట్లను తొలగిస్తే, అది ప్రపంచంలోనే అతిపెద్ద ఓటు హక్కు హరణ ప్రక్రియ అవుతుందని రేవంత్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. "1952 నుంచి జరిగిన ప్రతి ఎన్నికలో ఓటర్ల సంఖ్య పెరిగింది. కానీ ఇప్పుడు, రాబోయే ఎన్నికల్లో దేశంలో మొత్తం ఓటర్ల సంఖ్య తగ్గే విచిత్రమైన పరిస్థితిని సృష్టిస్తున్నారు. అయితే, దీనికి భారత ప్రజలు అంగీకరించరు," అని ఆయన స్పష్టం చేశారు. ఈ పోరాటం కేవలం కాంగ్రెస్ లేదా ఇండియా కూటమిది మాత్రమే కాదని, దేశ భవిష్యత్తుకు సంబంధించినదని ఆయన అన్నారు. బ్రిటిష్ వారి 'విభజించు-పాలించు' ఎత్తుగడలతో ప్రధాని మోదీ అధికారంలోకి రావాలని చూస్తున్నారని ఆరోపించారు. "ఈ రోజు ప్రజల ఓట్లను చట్టవిరుద్ధంగా లాక్కుంటే, రేపు వారి రిజర్వేషన్లు, ప్రాథమిక హక్కులను కూడా లాక్కుంటారు. బీజేపీ వెంటనే సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌ను తొలగించి, ప్రతి పౌరుడి ఓటు హక్కును పునరుద్ధరించాలి. లేదంటే ఆ పార్టీ భారత రాజకీయ చరిత్రలో చెత్తబుట్టలో కలిసిపోతుంది," అని రేవంత్ రెడ్డి హెచ్చరించారు.



# ఉద్రిక్తంగా
# కాంగ్రెస్ ఛలో లోక్ భవన్

**సీఈసీ రాజీనామాకు డిమాండ్ చేస్తూ నిరసన**

**భారీ ప్రదర్శనగా ఇండీ కూటమి ప్రతినిధులు ర్యాలీ**

**టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, మంత్రుల అరెస్ట్**

**హైదరాబాద్, అక్టోబర్ 8 (ప్రభాత ఉదయం)**

హైదరాబాద్‌లో ఓటర్ల సవరణ ప్రక్రియలో భారీగా అక్రమాలు, అవకతవకలు చోటుచేసుకుంటున్నాయని ఆరోపిస్తూ తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ పిలుపునిచ్చిన చలో లోక భవన్ ముట్టడి తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ శ్రేణులు నగరంలో భారీ నిరసన ప్రదర్శన చేపట్టాయి. నెక్లెస్ రోడ్డులోని ఇందిరాగాంధీ విగ్రహం వద్ద ప్రారంభమైన ఈ నిరసన ర్యాలీ లోక భవన్ వైపు దూసుకెళ్లింది. వందలాది మంది కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు లోక భవన్‌ను ముట్టడించేందుకు యత్నించడంతో పోలీసులు వారిని అడ్డుకున్నారు. ఈ క్రమంలో నిరసన తెలుపుతున్న టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, వాకిటి శ్రీహరి కాంగ్రెస్ నేత మహమ్మద్ అజారుద్దీన్‌లను పోలీసులు బలవంతంగా అరెస్ట్ చేసి పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అరెస్టుల అనంతరం రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మీడియా మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం, ఎన్నికల సంఘం తీరుపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. దేశవ్యాప్తంగా ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో జరుగుతున్న అక్రమాలపై ప్రజల్లో తీవ్ర అనుమానాలు నెలకొన్నాయని, ప్రజాస్వామ్య వ్యవస్థకు మూల స్తంభమైన ఓటు హక్కును కాపాడటంలో సిఇసి విఫలమయ్యారని ఆరోపించారు. పారదర్శకమైన రీతిలో ఎన్నికల వ్యవస్థ సాగాలంటే సిఇసి జ్ఞానేశ్వర్ కుమార్ తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఢిల్లీలో ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగ విలువలను కాపాడేందుకు శాంతియుతంగా నిరసన తెలుపుతున్న లోకసేభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ఏఐసీసీ అగ్రనేత ప్రియాంక గాంధీతో పాటు ఇండియా కూటమికి చెందిన పలువురు ఎంపీలను కేంద్ర ప్రభుత్వం అరెస్ట్ చేయించడాన్ని కాంగ్రెస్ నేతలు తీవ్రంగా ఖండించారు. ఈ చర్యలు ముమ్మాటికీ అక్రమమని, అప్రజాస్వామికమని పొన్నం ప్రభాకర్ ధ్వజమెత్తారు. ప్రజాస్వామ్య సూత్రాలను కాలరాస్తున్న ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా వెంటనే తమ పదవులకు రాజీనామా చేసి దేశ ప్రజలకు బహిరంగ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.ఓటర్ల జాబితాలో అక్రమాలను అరికట్టి పారదర్శకమైన ప్రక్రియను చేపట్టే వరకు తమ పోరాటం ఆగదని తెలంగాణ కాంగ్రెస్ స్పష్టం చేసింది. ప్రజాస్వామ్య రక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం వీధిపోరాటాలు చేస్తుందని తేల్చిచెప్పింది. ముట్టడి నేపథ్యంలో, లోక్ భవన్ పరిసర ప్రాంతాల్లో పోలీసులు భారీగా భద్రతను పెంచారు.

# జూరాల ఆయకట్టు రైతులపై నాన్ బెయిలబుల్ కేసులు!

**అధికారుల అనుమతి లేకుండా కాలువ గేట్లు ఎత్తారని ఇరిగేషన్ డీఈ ఫిర్యాదు**

**రైతులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించేందుకు అమరచింత పోలీసుల యత్నం?**



జూరాల ప్రాజెక్టు వద్ద ఆందోళన చేపట్టిన రైతులు



రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేస్తున్న బిజెపి నాయకులు



రోడ్డుపై కూర్చుని ఆందోళన చేస్తున్న

**జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 08 (ప్రభాత ఉదయం)**

సాగునీరు అందక ఎండిపోతున్న పంటలను కాపాడుకునేందుకు ఆందోళన బాట పట్టిన జూరాల ఆయకట్టు రైతులపై అమరచింత పోలీస్ స్టేషన్‌లో నాన్ బెయిలబుల్ కేసులు నమోదయ్యాయి.గత నెల 19న జూరాల ప్రాజెక్టు వద్ద ఎడమ కాలువ ఆయకట్టు రైతులు ఆందోళన చేపట్టి, రోడ్డుపై బైఠాయించి ధర్నా చేశారు. పంటలు ఎండిపోతున్నందున వెంటనే సాగునీరు విడుదల చేయాలని డిమాండ్ చేసినప్పటికీ ఇరిగేషన్ అధికారులు స్పందించకపోవడంతో, కోపోద్రిక్తులైన రైతులు ఎడమ కాలువ గేట్ల తాళాలు పగులగొట్టి నీటిని విడుదల చేసుకున్నారు.ఈ ఘటనపై జూరాల ప్రాజెక్టు ఇరిగేషన్ డీఈ ఇచ్చిన ఫిర్యాదు మేరకు అమరచింత పోలీసులు పలువురు రైతులు మరియు స్థానిక నాయకులపై కేసులు నమోదు చేశారు. కేసులు నమోదు అయిన వారిలో కృష్ణారెడ్డి, రాజు, కురుమూర్తి, జిఎస్. గోపి, జబ్బర్, షరీఫ్, శేఖర్ రెడ్డి,దేవేందర్, సమరసింహ, సద్దల భాను, వేణు, ఎ.టి భాస్కర్ ఉన్నారు. ఇంకా మరికొందరిపై కేసులు నమోదు అయ్యే అవకాశం ఉందని సమాచారం. అయితే రైతులు నీటి విడుదల చేసుకోవడంతో ఇరిగేషన్ అధికారుల ఫిర్యాదు మేరకు కేసులు నమోదైనట్లు పోలీసులు ఈ విషయాన్ని మీడియాకు తెలియకుండా గోప్యంగా ఉంచారని, ప్రస్తుతం కొందరు రైతులతో పాటు నాయకులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించేందుకు ప్రయత్నిస్తున్నట్లు సమాచారం.

**బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు మీద కేసులు నమోదు!**

జూరాల ప్రాజెక్టు కుడి కాలువ రైతాంగానికి సాగు నీరు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ గత నెల 21న గద్వాల పట్టణ పరిధిలోని కలెక్టరేట్, జమ్మిచేడు వద్ద బీఆర్ఎస్, బీజేపీ నాయకులు చేపట్టిన ధర్నా నేపథ్యంలో గద్వాల పోలీసులు కేసు నమోదు చేసినట్లు తెలుస్తోంది. బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు చేపట్టిన ఈ ధర్నా నేపథ్యంలో రోడ్డు బ్లాక్ కావడంతో ప్రజా రవాణ స్థంభించడం తో పలు సెక్షన్ ల కింద ఇరు పార్టీలకు చెందిన 12 మందిపై కేసు నమోదైనట్లు తెలుస్తోంది.




# కేంద్ర ఎన్నికల కమిషన్
# మోదీ చేతిలో కీలుబొమ్మ

**కొల్కూరి నరసింహారెడ్డి**

**రాహుల్, ప్రియాంకలపై దాడికి నిరసనగా పటాన్‌చెరులో కాంగ్రెస్ ధర్నా**

**పటాన్‌చెరు, అక్టోబర్ 8 (ప్రభాత ఉదయం):**

ఏఐసీసీ, పీసీసీ పిలుపుమేరకు కేంద్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ పటాన్‌చెరు పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో గురువారం స్థానిక బస్టాండ్ ఎదురుగా జాతీయ రహదారిపై 'బ్లాక్ డే' పేరిట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సంగారెడ్డి జిల్లా ఐఎన్‌టీయూసీ, పటాన్‌చెరు పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కొల్కూరి నరసింహారెడ్డి మాట్లాడుతూ, పార్లమెంట్ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలపై మోదీ, అమిత్ షా ఢిల్లీ పోలీసులను ఉసిగొల్పి దాడులకు పాల్పడడం, వారిని అక్రమంగా అరెస్టు చేయించడం అత్యంత సిగ్గుచేటని మండిపడ్డారు. కేంద్ర ఎన్నికల కమిషన్ పూర్తిగా బీజేపీ చేతిలో కీలుబొమ్మగా మారిందని ఆయన ఆరోపించారు. దేశంలో 13 కోట్ల ఓట్లను తొలగించారని, తెలంగాణలోనూ సుమారు 70 లక్షల ఓట్లను తొలగించేందుకు కుట్ర పన్నుతున్నారని విమర్శించారు. ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్వర్ కుమార్ ను వెంటనే పదవి నుంచి తొలగించి, అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సంజీవరెడ్డి, మాజీ పీసీసీ కార్యదర్శి మతీన్, పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు యువరాజ్ మోరే, రవి ముదిరాజ్, శ్రీనివాస్, మహేష్, ఐఎన్‌టీయూసీ నాయకులు రతన్ సింగ్, సర్దార్, పవన్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# రిజర్వాయర్ల పేరుతో జేబులు నింపుకునే యత్నం:

**ఎంపీ డీకే అరుణ ఆరోపణ**



**జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 08(ప్రభాత ఉదయం):**

అధికార కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు రిజర్వాయర్ల కెపాసిటీ పెంచుతామని ఆర్భాటం చేస్తూ తమ సొంత జేబులు నింపుకునేందుకు ప్రయత్నిస్తున్నారని మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణ ఆరోపించారు. గురువారం గట్టు మండల కేంద్రంలో బిజెపి సీనియర్ నాయకులు మధుసూదన్ ఆధ్వర్యంలో నిర్వహించిన పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశానికి మహబూబ్‌నగర్ పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ డీకే అరుణ మాట్లాడుతూ గద్వాల నియోజకవర్గంలో ఎన్నో యేండ్లుగా అసంపూర్తిగా ఉన్న రిజర్వాయర్ లు, కాలువలలో తట్టెడు మట్టి కూడా తీయని నాయకులు, మిగిలిన రెండేళ్లలో ప్రాజెక్టులు ఎలా పూర్తి చేస్తారని నిలదీశారు. ప్రజా ప్రభుత్వం అని చెప్పుకుంటున్న కాంగ్రెస్, కేవలం తమ పార్టీ నేతలు మరియు కార్యకర్తలకు మాత్రమే ఇందిరమ్మ ఇళ్లను కేటాయిస్తోందని మండిపడ్డారు. గతంలో తాను మంత్రిగా పనిచేసిన సమయంలో ఎలాంటి రాజకీయాలు చూడకుండా అర్హులందరికీ ఇళ్లు అందించానని గుర్తుచేశారు.గద్వాల మున్సిపాలిటీలో కోట్ల రూపాయల టాక్స్‌లు వసూలు చేసి, లెక్కల్లో మాత్రం కేవలం లక్షల రూపాయలు చూపిస్తూ నిధులు పక్కదారి పట్టిస్తున్నారని, ఇలాగే వదిలేస్తే గద్వాలను త్వరలోనే అమ్మేస్తారని హెచ్చరించారు. వర్షాల వల్ల జూరాల ప్రాజెక్టులోకి వచ్చిన వరద నీటిని, కర్ణాటక ప్రభుత్వం విడుదల చేసిన నీటిగా చిత్రీకరిస్తూ కాంగ్రెస్ మంత్రులు, ఎమ్మెల్యేలు డ్రామాలు ఆడారని దుయ్యబట్టారు. తెలంగాణకు కర్ణాటక ప్రభుత్వం చుక్క నీరు కూడా ఇవ్వలేదని, తమ హక్కుల కోసం ఆందోళన బాట పట్టిన రైతులపై కేసులు నమోదు చేయడం దారుణమని ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువ నాయకురాలు డీకే స్నిగ్ధా రెడ్డి, జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామచంద్రారెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ బండల వెంకటరాములు, జిల్లా ప్రధాన కార్యదర్శి రవికుమార్ ఎక్బోటే, జిల్లా ఉపాధ్యక్షుడు బలిగేర నల్లారెడ్డి, జిల్లా కోశాధికారి మీర్జాపురం రామచంద్రారెడ్డి, గద్వాల నియోజకవర్గ పోటీ చేసిన అభ్యర్థి బలిగేర శివారెడ్డి, రాష్ట్ర మహిళా అధికార ప్రతినిధి అక్కల రమాదేవి, బిజేవైఎం జిల్లా అధ్యక్షుడు బాబుల్ రెడ్డి, ఓబీసీ మోర్చా నాయకులు దాస్, మండల అధ్యక్షుడు గట్టు సురేష్, కౌన్సిలర్లు శాలన్న, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.




**రైతులపై నాన్ బెయిలబుల్ కేసులు ఎత్తివేసి.. తక్షణమే జూరాల నీటిని విడుదల చేయాలి: ఎంపీ డీకే అరుణ**

**జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 08(ప్రభాత ఉదయం)**

సాగునీటి కోసం పోరాడుతున్న రైతులపై మరియు వారికి మద్దతుగా నిలిచిన వారిపై రాష్ట్ర ప్రభుత్వం నాన్ బెయిలబుల్ కేసులు నమోదు చేయడం అత్యంత దారుణమని మహబూబ్‌నగర్ పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణ మండిపడ్డారు. గురువారం మహబూబ్‌నగర్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు.జూరాల నుంచి సాగునీరు విడుదల చేయాలని నిరసన తెలిపిన రైతులపై అక్రమంగా నాన్ బెయిలబుల్ కేసులు పెట్టారని దుయ్యబట్టారు. బెదిరింపులకు, తాటాకు చప్పుళ్లకు భయపడేవారు ఎవరూ లేరని, రైతులు అరెస్టవుతామని భయపడి ఇంట్లో కూర్చోరని హెచ్చరించారు. వర్షాల వల్ల ప్రాజెక్టులకు వచ్చిన నీటిని, కర్ణాటక ప్రభుత్వం విడుదల చేసిన నీటిగా చూపుతూ కాంగ్రెస్ మంత్రులు, ఎమ్మెల్యేలు పెద్ద డ్రామాలు ఆడారని, అదంతా పచ్చి అబద్ధమని విమర్శించారు. కర్ణాటక నుంచి తెలంగాణకు చుక్క నీరు కూడ రాలేదన్నారు.ప్రస్తుతం పంటలు ఎండిపోకుండా కాపాడుకోవడానికి రెండవ తడి నీరు ఎంతో అవసరం. జూరాల ప్రాజెక్టులో సరిపడా నీళ్లు అందుబాటులో ఉన్నందున వెంటనే లెఫ్ట్, రైట్ కెనాల్స్ (ఎడమ, కుడి కాలువల) ద్వారా నీటిని విడుదల చేసి పంటలను కాపాడాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం రైతుల పట్ల తీవ్ర వివక్ష చూపుతోందని, రైతు బంధు సరిగా ఇవ్వకపోవడం, రుణమాఫీని అందరికీ వర్తింపజేయకపోవడంతో రైతాంగం తీవ్రంగా నష్టపోతోందని మండిపడ్డారు. ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తోందని విమర్శించారు. ప్రభుత్వానికి రైతులపై కొంచెమైనా ప్రేమ ఉంటే వెంటనే వారిపై పెట్టిన కేసులనుఉపసంహరించుకోవాలని, ప్రతిపక్షంగా తాము బరాబర్ రైతుల పక్షాన పోరాటం కొనసాగిస్తామని ఎంపీ డీకే అరుణ స్పష్టం చేశారు.

# సౌత్ ఇండియా షాపింగ్ మాల్‌లో దసరా,దీపావళి సరసమైన ధరలతో షాపింగ్







**సౌత్ ఇండియా షాపింగ్ మాల్ యాజమాన్యం**

**బాచుపల్లి, అక్టోబర్ 8(ప్రభాత ఉదయం)**

బాచుపల్లి సౌత్ ఇండియా షాపింగ్‌మాల్ 40వ స్టోర్ శుభారంభం 2026 అక్టోబర్ 8వ తేదీన బాచుపల్లి, మియాపూర్ రోడ్డులోని అమీన్‌పూర్‌లో సౌత్ ఇండియా షాపింగ్‌మాల్ తమ 40వ స్టోర్ కు శుభారంభం చేసింది. ఈ నూతన స్టోర్‌లో దసరా, దీపావళి ప్రత్యేక కలెక్షన్స్‌లో భాగంగా కుటుంబంలో అన్ని తరాల వారి అభిరుచులను ప్రతిబింబించే సంప్రదాయ చీరెలు, పండగ అలంకరణ దుస్తులు, సరికొత్త డిజైన్స్ వంటి వైవిధ్యభరిత ఉత్పత్తులను సౌత్ ఇండియా షాపింగ్‌మాల్ నిర్వాహకులు ఒకేచోట విక్రయానికి అందుబాటులో ఉంచడం విశేషం. ప్రముఖ నటీమణి కుమారి వైష్ణవి చైతన్యలి జ్యోతిని వెలిగించి,రిబ్బన్ కత్తిరించడం ద్వారా ఈ సరికొత్త స్టోర్ శుభారంభానికి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమానికి పెద్దఎత్తున షాపింగ్‌ప్రియులు విచ్చేసి, సౌత్ ఇండియా షాపింగ్‌మాల్‌కు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా కుమారి వైష్ణవి చైతన్యమాట్లాడుతూ. బాచుపల్లిలో సౌత్ ఇండియా షాపింగ్‌మాల్ తన చేతులమీదుగా శుభారంభం చేసుకోవడం ఆనందకర విషయం అన్నారు. ముఖ్యంగా దసరా, దీపావళి పర్వదినాల సందర్భంగా కుటుంబసభ్యుల అభిరుచులను ప్రతిబింబించే వైవిధ్యభరిత వస్త్రాలు ఈ సరికొత్త స్టోర్‌లో అందుబాటులో ఉండటం విశేషమని ఆమె అన్నారు. ఈ సరికొత్త స్టోర్స్ శుభారంభం సందర్భంగా సౌత్ ఇండియా షాపింగ్‌మాల్ యాజమాన్యం విశ్వనగరంగా




విస్తరిస్తున్న హైదరాబాద్‌లోని బాచుపల్లి ప్రాంత షాపింగ్‌ప్రియులకు హృదయపూర్వక స్వాగతం పలికి, కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. పొట్టి వెంకటేశ్వర్లు, ఛైర్‌పర్సన్ ఉ హోల్-టైం డైరెక్టర్"విశ్వనగరంగా విస్తరిస్తున్న హైదరాబాద్‌లోని బాచుపల్లి ప్రాంతంలో 40వ స్టోర్‌ను ప్రారంభించడం మాకు ఎంతో ఆనందంగా,మరెంతో గర్వకారణంగా ఉంది. ఈ ప్రాంతంలో షాపింగ్‌ప్రియుల కుటుంబాల సమాఖ్య పెద్ద ఎత్తున ఉండటం,వారి పర్వదిన అవసరాలకు, వివాహ వేడుకలకు సరితూగే వస్త్రాలను మేము అందజేయడం సంతోషదాయకం"అన్నారు. శీర్ణ రాజమౌళి,మేనేజింగ్ డైరెక్టర్"దసరా, దీపావళి పర్వదినాలకు, వివాహ వేడుకలకు,కుటుంబసభ్యుల అందరి అవసరాలను దృష్టిలో ఉంచుకుని, వారి అభిరుచులకు అనువైన వస్త్ర ఉత్పత్తులను హాయిగొలిపేలా,అత్యంత సౌకర్యంతో అందజేయడమే మా లక్ష్యం"అన్నారు. శ్రీ తిరువీధుల ప్రసాదరావు, హోల్-టైం డైరెక్టర్ "మీకు సంప్రదాయాన్ని ప్రతిబింబించే పట్టుచీరెలు కావాలన్నా, పండగ చీరెలు కావాలన్నా, క్యాజువల్ వేర్ కావాలన్నా, కుటుంబంలోని అన్నితరాల వారినీ మెప్పించే వెరైటీలు మా సరికొత్త స్టోర్‌లో ఉన్నాయి"అన్నారు. పవిత్ర దసరా, దీపావళి పర్వదినాలు, అదేవిధంగా వివాహాది శుభకార్యాల సందర్భంగా పూర్తి కుటుంబ అవసరాలను దృష్టిలో ఉంచుకుని బాచుపల్లిలోని సౌత్ ఇండియా షాపింగ్‌మాల్ 40వ స్టోర్ అందిస్తున్న ప్రత్యేక కలెక్షన్లు మహిళల కోసం అందమైన కంచి పట్టుచీరెలు, ఫ్యాన్సీ చీరెలు, భారతదేశ వ్యాప్తంగా మాస్టర్ వీవర్స్ రూపొందిస్తున్న కళాత్మక సమర్పణలు, పెళ్లికుమార్తెకు వన్నె తెచ్చే వైవిధ్యభరిత సంప్రదాయ వస్త్రాలుపురుషుల కోసం అద్భుతమైన డిజైనర్ కుర్తాలు,సాంప్రదాయిక ఎత్నిక్ వస్త్రాలు, ఫార్మల్ సూట్స్, అధునాతన క్యాజువల్ స్టైల్స్ చిన్నారుల కోసం ఆకర్షణీయమైన అందాల రంగుల్లో ఆకట్టుకునే ట్రెండీ ఫెస్టివల్ సూట్స్‌సౌత్ ఇండియా షాపింగ్‌మాల్ వారు బాచుపల్లిలోని మియాపూర్ రోడ్డు, అమీన్‌పూర్ లో సరికొత్తగా ప్రారంభించిన 40వ స్టోర్‌కు విచ్చేసి. దసరా,దీపావళి పర్వదినాల సందర్భంగా ఆహ్లాదకరమైన షాపింగ్ అనుభూతిని పొందవలసిందిగా, ప్రారంభోత్సవ ఆఫర్లను సద్వినియోగం చేసుకోవలసిందిగా. బాచుపల్లి,మియాపూర్,అమీన్‌పూర్ పరిసర ప్రాంతాలకు చెందిన షాపింగ్‌ప్రియులకు ఆత్మీయ స్వాగతం పలుకుతున్నారు.



## వసంత నగర్ డ్రీమ్ వ్యూ కాలనీలో

# డ్రైనేజీ పనులకు శ్రీకారం

**సంవత్సరాల పెండింగ్ సమస్యను పరిష్కరించిన బండి రమేష్ .**

**కూకట్ పల్లి, అక్టోబర్ 8 (ప్రభాత ఉదయం)**

వసంత్ నగర్ డివిజన్ లోని డ్రీమ్ వ్యూ కాలనీలో ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న డ్రైనేజీ సమస్యకు పరిష్కారం లభించింది. కాలనీవాసులు తమ సమస్యను టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ దృష్టికి తీసుకురావడంతో ఆయన స్పందించి అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకున్నారు. ఇందులో భాగంగా గురువారం డ్రైనేజీ పనులు ప్రారంభమయ్యాయి. పనుల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బండి రమేష్ కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజలకు మౌలిక వసతులు కల్పించడం కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధుల ప్రధాన బాధ్యత అని, ప్రజలకు ఎలాంటి సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకువస్తే సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రెసిడెంట్ కిల్లారు శ్రీనివాస బాబు, కాలనీ ప్రెసిడెంట్ తాకినేని రవికుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాకినేని వినోద్ కుమార్, రామారావు, కోటారి వెంకట్, కొల్లి సత్యనారాయణ, సురేష్, రాంబాబు, రాజు, వెంకటేష్, జానారెడ్డి, చక్రధర్, కాలనీవాసులు చలపతి, రాజు, రవీంద్ర, వర్మ, చందు తదితరులు పాల్గొన్నారు. జీహెచ్ఎంసీ అధికారులు డీజీఎం త్రినాథరావు, హెచ్ఎండబ్ల్యూఎస్ మేనేజర్ మమత తదితర అధికారులు పాల్గొన్నారు. పెండింగ్ సమస్యను పరిష్కరించినందుకు కాలనీవాసులు బండి రమేష్ కు కృతజ్ఞతలు తెలిపారు.




## ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం

# 'చలో లోక్ భవన్'..

**కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలి..**

**కాంగ్రెస్ నాయకులు పట్వారి శశిధర్**

**కూకట్ పల్లి, అక్టోబర్ 8 (ప్రభాత ఉదయం)**

ప్రజాస్వామ్య విలువలను, ఓటు హక్కును పరిరక్షించాలనే డిమాండ్‌తో నెక్లెస్ రోడ్ వద్ద నిర్వహించిన 'చలో లోక్ భవన్' కార్యక్రమంలో "తెలంగాణ ఫిషర్మెన్ కో-ఆపరేటివ్ సొసైటీస్ ఫెడరేషన్ చైర్మన్" మెట్టు సాయి కుమార్ తో కలిసి "ఉమ్మడి ఆల్విన్ కాలనీ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు" పట్వారీ శశిధర్ పాల్గొని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత కీలకమైనదని, అర్హత కలిగిన ప్రతి పౌరుడి పేరు ఓటర్ల జాబితాలో ఉండేలా చూడాల్సిన బాధ్యత ఎన్నికల వ్యవస్థపై ఉందని, సర్ ప్రక్రియలో అవకతవకలను నిరసనగా కేంద్ర ఎన్నికల ప్రధాన కమీషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలనీ డిమాండ్ చేస్తూ నిరసన తెలియజేశారు. ప్రజాస్వామ్యంలో ప్రజలే తుది నిర్ణేతలని, వారి ఓటు హక్కును ఎట్టి పరిస్థితుల్లోనూ బలహీనపరచకూడదని స్పష్టం చేశారు. ఓటు హక్కు రక్షణే ప్రజాస్వామ్య రక్షణ.. ప్రజల హక్కుల కోసం కాంగ్రెస్ పోరాటం కొనసాగుతుంది" అనే నినాదంతో నాయకులు, కార్యకర్తలు కార్యక్రమంలో తమ నిరసనను వ్యక్తం చేశారు. ప్రజల ఓటు హక్కును కాపాడేందుకు, రాజ్యాంగ విలువలను పరిరక్షించేందుకు కాంగ్రెస్ పార్టీ నిరంతరం ప్రజల పక్షాన నిలుస్తుందని పట్వారీ శశిధర్ అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మంత్రులు, ఎమ్మెల్యేలు, సీనియర్ నాయకులు, మహిళ నాయకులు, యూత్ కాంగ్రెస్, సేవాదళ్, యువకులు, కార్యకర్తలు టీం పట్వారీ, భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలి: జేఎండీ మయాంక్ మిట్టల్



ఎల్ బి నగర్ జూన్ అధికారుల తో సమీక్ష సమావేశం నిర్వహించిన జె ఏం డి



ట్యాంకర్ ఫిల్లింగ్ స్టేషన్ లో వివరాలు తెలుసుకుంటున్న జేఎండి

## జె ఏం న్ డి ఎల్బీనగర్ జోన్‌లో క్షేత్రస్థాయి పర్యటన

**హైదరాబాద్, అక్టోబర్ 8(ప్రభాత ఉదయం)**

మంచినీటి సరఫరా, మురుగునీటి సమస్యలకు తాత్కాలిక చర్యలతో సరిపెట్టకుండా శాశ్వత పరిష్కారాలు చూపాలని జలమండలి జేఎండీ మయాంక్ మిట్టల్ అధికారులను ఆదేశించారు. గురువారం మల్కాజిగిరి రీజియన్ ఈడీ ఎస్. పంకజతో కలిసి ఎల్బీనగర్ జోన్‌లోని పలు ప్రాంతాల్లో పనులను పరిశీలించారు. సరూర్‌నగర్‌లోని ఎన్టీఆర్ నగర్ ట్యాంకర్ ఫిల్లింగ్ స్టేషన్‌లో లీకేజీలను గుర్తించి, వెంటనే మరమ్మతులు చేపట్టాలని ట్యాంకర్ యజమానులకు సూచించారు. జానకి ఎన్‌క్లేవ్‌లో పాత మంచినీటి పైపులైన్ల అడ్డంకుల తొలగింపు పనులను పరిశీలించి, పైపుల పరిస్థితిని అంచనా వేసి మార్పునకు ప్రతిపాదనలు సమర్పించాలని ఆదేశించారు. గ్లోబల్ హాస్పిటల్ రోడ్డులో మ్యాన్‌హోల్ పనుల్లో నిర్లక్ష్యంపై ఏఎంఎస్ ఏజెన్సీకి రూ. 25 వేల జరిమానా విధించారు. ఎన్టీఆర్ నగర్ ఫేజ్--3లో కలుషిత నీటి ఫిర్యాదును పరిశీలించి, సోలినాస్ రోబోటిక్ కెమెరా సాయంతో సమస్యను గుర్తించే విధానాన్ని విస్తృతంగా వినియోగించాలని, ఫిర్యాదులను రెండు రోజుల్లో పరిష్కరించాలని స్పష్టం చేశారు. హరిపురి కాలనీలో తాగునీటిని వృథా చేసిన వినియోగదారుడిపై జరిమానా విధించగా, పూడికను సకాలంలో తరలించని వాహనాలకు రూ. 20 వేల జరిమానా విధించాలని అధికారులను ఆదేశించారు.



# ఆ ప్రయాణాలు ఆటో.. ఇటో!

**కూలీలుగా మారుతున్న విద్యార్థులు.. బలిపీఠంపై నడిగడ్డ బాల్యం**

**కాగితాలకే పరిమితమైన నివారణ చట్టాలు..**

**ప్రాణాలకు విలువ లేని ప్రయాణాలు**

**జోగుళాంబ గద్వాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 08(ప్రభాత ఉదయం):**

ఆటో ఎక్కితే గమ్యస్థానం చేరుతామో లేదో తెలియని భయాందోళనకర వాతావరణం నెలకొంది. సామర్థ్యానికి మించి కూలీలను, విద్యార్థులను కుక్కి తరలిస్తుండటంతో నిత్యం ఎక్కడో ఒక చోట రహదారులు రక్తసిక్తమవుతున్నాయి. ఆటో, బోలేరో రవాణా వాహనాల్లో సైతం మనుషులను గొర్రెల మందలా తరలిస్తున్నా కట్టడి చేయాల్సిన అధికార యంత్రాంగం మీనమేషాలు లెక్కిస్తోంది. ప్రమాదాలు జరిగినప్పుడు హడావుడి చేయడం, అపరాధ రుసుములు (ఫైన్లు) వేసి మరుసటి రోజే చేతులు దులుపుకోవడం పరిపాటిగా మారింది.

**ఆపరేషన్ ముష్కాన్.. కేవలం ప్రచారానికేనా?**

బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించేందుకు ప్రభుత్వం నిర్వహిస్తున్న "ఆపరేషన్ ముష్కాన్" వంటి కార్యక్రమాలు క్షేత్రస్థాయిలో సత్ఫలితాలను ఇవ్వడం లేదనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. బడికి వెళ్లి చదువుకోవాల్సిన లేత చేతులు పత్తి, మిరప తోటల్లో కూలీ పనులకు పరిమితమవుతున్నాయి. జిల్లాలో ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి, సరిహద్దు దాటించి పొరుగు రాష్ట్రాలకు వందలాది మంది చిన్నారులను రోజువారీ కూలీలుగా ఆటోలు, బొలేరోలలో తరలిస్తున్నా అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారు. కేవలం కాగితాల్లో లెక్కలు చూపిస్తూ, తూతూమంత్రంగా దాడులు చేసి రికార్డులు భర్తీ చేయడం తప్ప క్షేత్రస్థాయిలో అక్రమ రవాణాను ఆపేందుకు శాశ్వత చర్యలు శూన్యం. ప్రమాదాల పరంపర కొనసాగుతున్న తరుణంలో తక్షణమే యంత్రాంగం నిద్రమత్తు వీడి దిద్దుబాటు చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది. పోలీసు, రవాణా , కార్మిక శాఖల అధికారులు ఉమ్మడి టాస్క్‌ఫోర్స్ బృందాలుగా ఏర్పడి రోజువారీ తనిఖీలు చేపట్టాలి. చిన్నారులను కూలీలుగా తరలిస్తున్న ఏజెంట్లు, వాహన యజమానులపై కేసులు నమోదు చేయాలి. విడిపించిన బాలకార్మికులను తిరిగి బడుల్లో చేర్పించి, వారికి ఉచిత విద్యను అందించడమే ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం.




# టీబీ రహిత జిల్లాకు కృషి చేయాలి

**టీబీ వ్యాధిపై అవగాహన అవసరం.**

**న్యూట్రి ఫుడ్ అందించేందుకు దాతలు సహకరించాలి.**

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్.**

**జోష్ కార్యక్రమ ప్రారంభోత్సవంను తిలకించిన కలెక్టర్, జిల్లా అధికారులు.**

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 08(ప్రభాత ఉదయం):టీబీ వ్యాధిపై అవగాహనతో ప్రతి ఒక్కరూ టీబీ రహిత జిల్లాకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. గురువారం ఢిల్లీలో కేంద్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి జెపి నడ్డా ఇతర అతిథులతో కలిసి ' టీబీ ముక్త భారత్ అభియాన్ కోసం' నినాదంతో జోష్ (జాయింట్ స్వార్డ్ ఫర్ హెల్త్) కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గద్వాలలోని ఐడిఓసి మినీ సమావేశపు మందిరంలో జోష్ కార్యక్రమాన్ని కలెక్టర్ జిల్లా అధికారులతో కలిసి తిలకించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, టిబి వ్యాధి సోకిన వ్యక్తుల కుటుంబ సభ్యులకు ప్రబలకుండా అవగాహనతో వ్యవహరించాలని సూచించారు. వ్యాధి సోకిన వ్యక్తులు అవసరమైన మందులు వాడడమే కాక మంచి పౌష్టికాహారం తీసుకోవాల్సిన అవసరం ఉన్నందున ఎవరైనా సరే దాతలు న్యూట్రి ఫుడ్ అందించేందుకు ముందుకు రావాలని కోరారు. టిబి లక్షణాలు ఉన్న వ్యక్తులు సమీపంలోని వైద్యశాలలలో ఎక్స్ రే పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. టిబి వ్యాధి వ్యాప్తిని అరికట్టేందుకు జిల్లాలోని ఎన్సిసి, ఎన్ఎస్ఎస్, మై భారత్ వాలంటీర్లు, స్నేహ గ్రూపుల సభ్యులు కూడా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ప్రతి మండలానికి ఒక టీబి పేషంట్ ను ఎంపీడీవోలు దత్తత తీసుకొని వారికి అన్ని విధాల ఆదుకోవాలని అన్నారు. అనంతరం జిల్లాలోని ఖమ్మంపాడు, కోదండపురం, బస్వాపురం, ఇటిక్యాలపాడు, గుర్రం గడ్డ టిబి ముక్త గ్రామ పంచాయతీలుగా ఎంపికైనందున సంబంధిత గ్రామాల సర్పంచులకు కలెక్టర్ జ్ఞాపికలను అందజేశారు. కార్యక్రమంలో డిఎంహెచ్వో సంధ్య కిరణ్మయి, డిప్యూటీ డిఎంహెచ్వో అస్గర్ అలీ, ఇన్చార్జి డివైఎస్ఓ రామలింగేశ్వర గౌడ్, రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ అయ్యపూ రెడ్డి, టీబీ ప్రోగ్రాం అధికారి రాజు, వివిధ మండలాల ఎంపీడీవోలు, పలువురు సర్పంచులు, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# 100 కోట్లతో చేపడుతున్న బుల్కాపూర్ నాలా' అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయండి: ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

### మణికొండలో బుల్కాపూర్ నాలా పనులను పరిశీలించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్





**గండిపేట, అక్టోబర్8 (ప్రభాత ఉదయం)**

100 కోట్ల రూపాయలతో చేపడుతున్న బుల్కాపూర్ నాలా' ఆధునీకరణ పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్ అధికారులకు సూచించారు.గురువారం రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని 'బుల్కాపూర్ నాలా' పై సుమారు రూ. 100 కోట్ల భారీ నిధులతో జరుగుతున్న అభివృద్ధి, నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నాలా పనులను నాణ్యతా ప్రమాణాలతో, త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. ఈ పర్యవేక్షణ కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తో పాటు మణికొండ మున్సిపల్ కమిషనర్ శ్రీ లక్ష్మారెడ్డి , డిఇ, ఏ ఈ ఇతర అధికారులు పాల్గొన్నారు.



చాంద్రాయణగుట్ట, జంగం మెట్ సర్కిల్ ఈ ఈ గా బాధ్యతలు చేపట్టిన భాను ప్రతాప్ ను సన్మానిస్తున్న కాశమోని శ్యామ్ రావు ముదిరాజ్

## జీహెచ్ఎంసీ ఈ ఈ భానుప్రతాప్‌కు సన్మానం

**చాంద్రాయణగుట్ట, అక్టోబరు 8(ప్రభాత ఉదయం) :**

చాంద్రాయణగుట్ట, జంగంమేట్ సర్కిల్ ఈఈ గా బాధ్యతలు స్వీకరించిన భాను ప్రతాప్ ను కాంగ్రెస్ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి కాశమోని శ్యామ్ రావు ముదిరాజ్ మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు.క్షేత్ర స్థాయిలో ప్రజల సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో భాగ్యనగర్ బ్యాగరి సంఘం కార్యదర్శి పెరోజి వీరేందర్ తదితరులు పాల్గొన్నారు



### నార్సింగి సర్కిల్‌లో అభివృద్ధి పనులు

## వేగవంతం చేయండి

### ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

**సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అధికారులకు సూచన**

**గండిపేట, అక్టోబర్8(ప్రభాత ఉదయం)**

నార్సింగి సర్కిల్ పరిధిలో సమస్యలు పరిష్కరించడానికి అభివృద్ధి పనులను వేగవంతం చేయండని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్ అధికారులను ఆదేశించారు. గురువారంరాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ నార్సింగి సర్కిల్-45 కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో సమస్యలు, అభివృద్ధి పనులపై ముఖ్యమైన సమీక్షా సమావేశం నిర్వహించారు. శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ అమిత్ నారాయణ తో కలిసి నిర్వహించిన ఈ సమావేశంలో.. స్థానిక పరిధిలోని పెండింగ్ అభివృద్ధి పనులు, మౌలిక వసతుల కల్పన , ప్రజా సమస్యల సత్వర పరిష్కారంపై ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అధికారులతో ప్రధానంగా చర్చించారు. ఈ సమావేశంలో డిసి లక్ష్మారెడ్డ, జలమండలి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు




ప్రభుత్వ స్థలంలో బోర్డు పాతిన రెవెన్యూ అధికారులు

## రూ.200 కోట్లు విలువ చేసే నాలుగెకరాల ప్రభుత్వ భూమిని కాపాడిన రెవెన్యూ అధికారులు

**బుద్వేల్, అక్టోబరు 8 (ప్రభాత ఉదయం) :**

మైలార్ దేవుపల్లి సర్వే నెంబరు 156/1 లోని నాలుగెకరాల స్థలం ప్రభుత్వానిదేనని హై కోర్టు ఉత్తర్వులు ఇవ్వడంతో ఆ స్థలంలో గురువారం రాజేంద్రనగర్ మండల రెవెన్యూ అధికారులు ఇది ప్రభుత్వ స్థలం అంటు బోర్డు పాతారు. ఈ సందర్భంగా రాజేంద్రనగర్ తహసీల్దార్ బొమ్మ రాములు మాట్లాడుతూ, లక్ష్మీ గూడ పెట్రోల్ బంకు పక్కన ఉన్న సర్వే నెంబర్ 156/2 లో ఆరు ఎకరాల పట్టా భూమి ఉంది. సదరు యజమాని తన భూమి పక్కన ఉన్న సర్వే నెంబర్ 156/1 లోని నాలుగెకరాల ప్రభుత్వ స్థలాన్ని కూడా ఆక్రమించుకుని దానికి సర్వే నెంబరు 156/2 అని వేసి ప్లాట్లుగా చేశాడు. దీనిపై గతంలో సదరు వ్యక్తిపై కేసు నమోదు చేసి కోర్టుకు వెళ్లడం జరిగింది. కోర్టు పరిశీలించిన అనంతరం ఆ స్థలం సర్వే నెంబరు 156/1 లోకి వస్తుందని, అది ప్రభుత్వ స్థలం అని తేల్చింది. దీంతో రాజేంద్రనగర్ రెవెన్యూ అధికారులు ఆ భూముల వద్ద బోర్డు పాతారు. ఇక్కడ ఎకరం రూ.50 కోట్ల వరకు ఉంటుంది. ఈ స్థలం ప్రభుత్వ స్థలం అని ఈ స్థలంలోకి ఎవ్వరు ప్రవేశించవద్దని హెచ్చరించారు. దీంతో రెవెన్యూ అధికారులు రూ.200 కోట్ల ప్రభుత్వ భూమిని కాపాడినవారయ్యారు.



శిక్షణ లో పాల్గొన్న పశు వైద్యులతో పీ వీ నరసింహ రావు పశు వైద్య విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఎం జ్ఞాన ప్రకాష్

### పెంపుడు జంతువులలో

## సాధారణ వ్యాధుల నిర్ధారణ కోసం శిక్షణ

**బుద్వేల్, అక్టోబరు 8 (ప్రభాత ఉదయం)**

పెంపుడు జంతువులలో సాధారణ వ్యాధి పరిస్థితుల నిర్ధారణ కు రాజేం ద్రనగర్ వెటర్నరీ కళాశాల వెటర్నరీ పాథాలజీ విభాగంలో గురువారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పీవీ నర్సింహ్మారావు పశువైద్య విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ డాక్టర్ ఎం జ్ఞాన ప్రకాశ్ పాల్గొని శిక్షణ లో పాల్గొన్న వారికి దిశ నిర్దేశం చేశారు. పెంపుడు జంతువులలో చర్మం, చర్మం క్రింద ఏర్పడే గడ్డలు, లింఫ్ నోడ్ల వాపు, ఇన్ఫ్లమేటరీ, ఇన్ఫెక్షియస్ వ్యాధులు, వివిధ రకాల ట్యూమర్లు, పాథాలజీకల్ పరిస్థితులు తరచుగా వస్తుంటాయని, వాటిని అధిగమించడానికి కావాల్సిన పరిజ్ఞానాన్ని నేర్చుకోవాలన్నారు. కార్యక్రమంలో డాక్టర్ బి రమ్య, డాక్టర్ ఎస్ సౌజన్య, డాక్టర్ కె జయశ్రీ, డాక్టర్ జే వెం కటేశ్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.



రాజేంద్రనగర్ నవ జ్యోతి యూత్ క్లబ్ మార్గంలో రోడ్డు పై పేరుకు పోయిన చెత్త

## సారు రోడ్లపై ఈ చెత్తను తొలగించరా?

**బుద్వేల్, అక్టోబరు 8 (ప్రభాత ఉదయం) :**

రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని బస్తీలలో పారిశుధ్యం ఆటకెక్కింది. సర్కిల్ డిప్యూటీ కమిషనర్ పట్టించుకోకపోవడంతో శానిటరీ జవాన్లు బస్తీలలో పరిసరాలను పారిశుధ్య సిబ్బంది చేత శుభ్రం చేయించడం లేదు. ప్రధాన రహదారులపైనే శుభ్రం చేస్తున్న పారిశుధ్య సిబ్బంది దేవాలయాలు, మసీదులు, పాఠశాలలు ఉన్న ప్రాంతాలలో కూడా చెత్త ను తొలగించడం లేదు. దీంతో దుర్వాసన, దోమల బెడద, అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయి. రాజేంద్రనగర్ లో ప్రధాన రహదారిని ఆనుకుని ఓ పాఠశాల ఉంటుంది. దాని పక్కనే నవజ్యోతి యూత్ క్లబ్ ఉంది. దాని వెనుకాల మసీదు ఉంది. ఈ రోడ్డులో చెత్త పేరుకుపోయి దుర్వాసన వెదజల్లుతుంది. గతంలో ప్రతి రోజు ఈ రోడ్డును ఊడ్చి చెత్త లేకుండ చేసిన సిబ్బంది ప్రస్తుతం ఈ రోడ్డును ఊడ్చుడం లేదు. బుద్వేల్ శ్రీ శివాం జనేయ స్వామీ దేవాలయం నుంచి బన్సీలాల్ నగర్ చౌరస్తా కు వెళ్లే దారిలో బాలాజీ స్వీట్ షాప్ సమీపంలో చెత్త ప్రతి రోజు పేరుకుపోయి కనిపిస్తుంది. ఈ దారిలో వెళ్లే వారు ముక్కులు మూసుకుని వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ప్రతి రోజు ఒక్క సారైన ఈ ప్రాం తాలలో పర్యటించాలని ప్రజలు కోరుతున్నారు.



**గురువారం సాయంత్రం పదిహేను నిమిషాల పాటు చిరుజల్లులు పడటంతో ఆరాంఘర్ చౌరస్తా లో అహ్లాదకరమైన వాతావరణం కనిపించింది. ఎండలు ఎక్కువగా ఉండటంతో గొడుగులు పట్టుకుని ప్రయాణాలు సాగించే ప్రయాణికులు అవే గొడుగులను వర్షం చినుకుల నుంచి రక్షణ గా పెట్టుకుని రావడం కనిపించింది. రెండు మూడు రోజులుగా ఎండలు ఎక్కువగా ఉండటంతో తల్లడిల్లిపోయిన ప్రజలు వర్షం జల్లులు కురువడంతో ఆనంద పడ్డారు. అయితే ఆ వర్షం కేవలం 15 నిమిషాలు మాత్రమే ఉండటంతో ప్రజలు నిరాశకు గురైనారు.**

**బుద్వేల్, ప్రభాత ఉదయం**




బీజేపీ నాయకులు రామారావు ను పరమార్శిస్తున్న ఆ పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్, తదితరులు

## రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ బీజేపీ నాయకున్ని పరమార్శించిన రంగారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షులు

**బుద్వేల్, అక్టోబరు 8 (ప్రభాత ఉదయం) :**

ఇటీవల తొండుపల్లి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన బీజేపీ సీనియర్ నాయకులు పి రామారావు ను గురువారం బీజేపీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ పరమార్శించారు. జిల్లా కార్యవర్గం తో కలసి బుద్వేల్ రైల్వే స్టేషన్ లోని రామారావు నివాసానికి వెళ్లి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. రామారావు ఆరోగ్యం త్వరగా కోలుకోవాలని భగవంతుణ్ణి వేడుకున్నారు. ఏ అవసరం వచ్చినా పార్టీ తరపున ఆదుకోవడానికి మ ఒదుంటామన్నారు. రామారావు ను పరమార్శించిన వారిలో చేవెళ్ల పార్లమెంటు కన్వీనర్ ఎన్ మల్లారెడ్డి, జిల్లా కార్యదర్శి పి మల్లేశ్ యాదవ్, జిల్లా కార్యాలయ కార్యదర్శి షాబాద విజయ్ కుమార్, ఐటీ సెల్ కన్వీనర్ సేడెం వెంకటరమణ గుప్తా, జిల్లా ఓబీసీ సెల్ కార్యదర్శి ఎన్ జగన్, జిల్లా యువమోర్చ అధ్యక్షులు బి అభినయ్ గౌడ్, సీనియర్ నాయకులు శేఖర్ గౌడ్ తదితరులున్నారు.




**శేరిలింగంపల్లి డీసీపీ చింతమనేని శ్రీనివాస్ ను గురువారం ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసిన తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ మాజీ సభ్యులు చిలకమర్రి నర్సింహ్మా**

**- బుద్వేల్, ప్రభాత ఉదయం**

# సాకి చెరువు కట్టపై బతుకమ్మ వేడుకలకు భారీ ఏర్పాట్లు





### ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

### మహిళలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు

### సినీ, జానపద కళాకారులతో ఘనంగా సాంస్కృతిక కార్యక్రమాలు

**పటాన్ చెరు, అక్టోబర్ 8( ప్రభాత ఉదయం):**

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు పటాన్ చెరు నియోజకవర్గంలో విస్తృత ఏర్పాట్లు చేస్తున్నట్లు పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. గురువారం పటాన్ చెరు డివిజన్ పరిధిలోని సాకి చెరువు కట్టపై అక్టోబర్ 18న నిర్వహించనున్న సద్దుల బతుకమ్మ వేడుకల కోసం చేపడుతున్న ఏర్పాట్లను సైబరాబాద్ మునిసిపల్ అధికారులతో పాటు మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులతో కలిసి ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు సూచనలు చేశారు. సద్దుల బతుకమ్మ సందర్భంగా పటాన్ చెరు,జెపి కాలనీ డివిజన్లో పరిధిలోని వివిధ కాలనీలకు చెందిన వేలాది మంది మహిళలు సాకి చెరువు కట్టకు తరలి వస్తారని, అందుకు అనుగుణంగా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని ఎమ్మెల్యే సూచించారు. మహిళలు, కుటుంబ సభ్యులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక లైటింగ్, విశాలమైన పార్కింగ్, ఆకర్షణీయమైన వేదిక, తాగునీరు, పారిశుద్ధ్య సదుపాయాలు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా బతుకమ్మలను నిమజ్జనం చేసే ఘాట్ వద్ద భద్రతకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా గజ ఈతగాళ్లను ప్రత్యేకంగా అందుబాటులో ఉంచుతున్నట్లు తెలిపారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా బతుకమ్మ వేడుకల్లో సినీ, జానపద కళాకారులతో ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే జిఎంఆర్ తెలిపారు. మహిళలు ఉత్సాహంగా పాల్గొని బతుకమ్మ వేడుకలను ఆనందోత్సాహాలతో జరుపుకునేలా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని పేర్కొన్నారు. బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ప్రకృతితో మమేకమైన జీవన విధానానికి ప్రతీక అని ఎమ్మెల్యే జిఎంఆర్ అన్నారు. సద్దుల బతుకమ్మను పురస్కరించుకొని మహిళలు పెద్ద సంఖ్యలో సాకి చెరువు కట్టకు తరలివచ్చి వేడుకలను విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. మహిళల భద్రత, సౌకర్యాల విషయంలో ఎలాంటి రాజీ లేకుండా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి బతుకమ్మ వేడుకలను ఘనంగా, సురక్షితంగా, పండుగ వాతావరణంలో నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే జిఎంఆర్ సూచించారు. సాకి చెరువుతోపాటు బండలగూడ, రామచంద్రాపురం, అమీన్పూర్, బీరంగూడ, తెల్లాపూర్, ముత్తంగి, బొల్లారం పరిధిలోని బతుకమ్మ ఘాట్లను సైతం సద్దుల బతుకమ్మ పండుగకు సిద్ధం చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పటాన్చెరు సర్కిల్ డిప్యూటీ కమిషనర్ జ్యోతి రెడ్డి, డిఈ కృష్ణవేణి, ఏఈలు లావణ్య, ఫైజన్, తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్ర స్థాయి యోగా పోటీలకు గద్వాల మైనారిటీ గురుకుల విద్యార్థినులు ఎంపిక

**జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 08(ప్రభాత ఉదయం):**

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా స్థాయి అండర్-14, అండర్-17 బాలబాలికల యోగా ఎంపిక పోటీలలో గద్వాల మైనారిటీ బాలికల గురుకుల పాఠశాల విద్యార్థినులు సఫీనా, అసీనాలు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ నెల 11వ తేదీ నుండి 13వ తేదీ వరకు సిద్ధిపేటలో జరగనున్న రాష్ట్ర స్థాయి అండర్-17 యోగా పోటీలలో వీరిద్దరూ జిల్లా తరఫున ప్రాతినిధ్యం వహించనున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థినులను పాఠశాల ప్రిన్సిపాల్ భవాని, వ్యాయామ ఉపాధ్యాయురాలు రాధ మరియు అధ్యాపక బృందం ప్రత్యేకంగా అభినందించారు.



## ఓట్ల తొలగింపును నిరసిస్తూ అఖిలపక్షాల ప్రదర్శన

**భద్రాద్రి కొత్తగూడెం: (ప్రభాత ఉదయం)**

అక్టోబర్ 8: ఓటర్ల జాబితా ప్రక్రియపై అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ అఖిలపక్షాల ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో గురువారం నిరసన ప్రదర్శన నిర్వహించారు. కాంగ్రెస్, సీపీఐ, సీపీఎం, సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్, సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ, టీజేఎస్ నాయకులు, కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఓటర్ల జాబితా నుంచి ఓట్ల తొలగింపునకు సంబంధించిన ప్రక్రియను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ప్రక్రియపై ప్రజల్లో నమ్మకం నిలిచేలా పారదర్శకంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ అంశంపై కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీఐ) ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని వారు డిమాండ్ చేశారు. భారత రాజ్యాంగం, ప్రజాస్వామ్య పరిరక్షణకు రాజకీయ పార్టీలు, ప్రజలు ఐక్యంగా నిలవాలని పిలుపునిచ్చారు. ఓటు హక్కు ప్రతి పౌరుడికి రాజ్యాంగం కల్పించిన హక్కు అని, ఓటర్ల జాబితాలో అర్హులైన వారి పేర్లు ఉండేలా, అనర్హుల పేర్లు తొలగించే విషయంలో నిబంధనలను పారదర్శకంగా అమలు చేయాలని కోరారు. ఈ ప్రదర్శనలో సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ మణుగూరు డివిజన్ కార్యదర్శి ఆర్. మధుసూదన్ రెడ్డితో పాటు మాస్ లైన్ నాయకులు, అఖిలపక్ష పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజాస్వామ్య పరిరక్షణ, ఓటు హక్కు కాపాడేందుకు తమ పోరాటాన్ని కొనసాగిస్తామని



## పోషకాహార భద్రతతోనే ఆరోగ్య సమాజం: గూడెం యాదమ్మ మహిపాల్ రెడ్డి

**పటాన్‌చెరు, అక్టోబర్ 8(ప్రభాత ఉదయం):**

మహిళలు, చిన్నారుల్లో పోషకాహార లోపాన్ని నివారించి, సమతుల్య ఆహారంపై చైతన్యం కల్పించినప్పుడే ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సతీమణి గూడెం యాదమ్మ అన్నారు. గురువారం పటాన్‌చెరులోని పీవీ నరసింహారావు ఆడిటోరియంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'పోషణ్ అభియాన్--పోషణ మాసం' వారోత్సవాలకు ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా చిన్నారులకు అక్షరాభ్యాసం, గర్భిణులకు సామూహిక సీమంతాలు జరిపించారు. అనంతరం యాదమ్మ మాట్లాడుతూ.. కుటుంబ సంక్షేమానికి మహిళల ఆరోగ్యమే పునాది అని పేర్కొన్నారు. చిన్నారుల మానసిక, శారీరక ఎదుగుదలకు పోషకాహారం ఎంతో కీలకమని, స్థానికంగా లభించే ఆకుకూరలు, పప్పులు, చిరుధాన్యాలు, పండ్లను రోజువారీ ఆహారంలో భాగం చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వం ఐసీడీఎస్ ద్వారా అందిస్తున్న పౌష్టికాహార సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, గూడెం కల్పన మధుసూదన్ రెడ్డి, సీడీపీవో జయరాం నాయక్, ఎంఈవో నాగేశ్వరరావు నాయక్, రామ్మోహన్, అంగన్‌వాడీ కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.







## ఈనెల 10 న పెద్ద చింతరేవులలో మహాలయ అమావాస్య ప్రత్యేక పూజలు...

### ప్రతి భక్తుడు అన్న ప్రసాదాన్ని స్వీకరించాలి.

### ఆలయ ప్రధాన అర్చకులు ఆద్య చక్రవర్తి కేశవాచార్యులు

**జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 08(ప్రభాత ఉదయం):**

జోగులాంబ గద్వాల జిల్లా ధరూర్ మండల పరిధిలోని పెద్ద చింత రేవుల గ్రామంలో 15వ శతాబ్దంలో వెలిసిన శ్రీ ఆంజనేయ స్వామి వారికి ఈనెల 15న అమావాస్య రోజు శనివారం నాడు స్వామివారికి బ్రహ్మ ముహూర్తంలో పంచామృత అభిషేక పూజలు, ఆకు పూజలు ప్రత్యేకంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు ఆద్య చక్రవర్తి కేశవాచార్యులు తెలిపారు. శ్రీ ఆంజనేయ స్వామివారిని దర్శించిన ప్రతి భక్తునికి పెద్ద చింత రేవుల అన్నప్రసాద ట్రస్ట్ వారిచే భక్తులందరికీ అన్నప్రసాదాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. స్వామివారి అన్నప్రసాదాన్ని ప్రతి భక్తుడు తప్పనిసరిగా స్వీకరించాలని ఆయన కోరారు. భక్తులు ...



## మహిళలపై దాడిని ఖండిస్తూ ఎన్ఎస్ యూఐ నిరసన

### సాదుల పవన్ కుమార్ బీజేపీకి హెచ్చరిక

**సిద్దిపేట, అక్టోబర్ 08(ప్రభాత ఉదయం)**

మహిళా ఎన్ఎస్‌యూఐ నాయకులపై బీజేపీ కార్యకర్తలు దాడికి ప్రయత్నించారని ఆరోపిస్తూ సిద్దిపేటలో కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ శ్రేణులు తీవ్ర నిరసన వ్యక్తం చేశాయి. ఈ ఆందోళనలో జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సాదుల పవన్ కుమార్ బీజేపీ తీరుపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. మహిళా కార్యకర్తలపై దాడికి ప్రయత్నించడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని ఆయన విమర్శించారు. సిద్దిపేట బస్టాండ్ సమీపంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు ప్రశాంత్ రాచకొండ ఆధ్వర్యంలో కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. మహిళా నాయకులపై దాడికి ప్రయత్నించడాన్ని ఖండిస్తూ బీజేపీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సాదుల పవన్ కుమార్ మాట్లాడుతూ.. ఒకవైపు 'బేటీ బచావో.. బేటీ పడావో' అంటూ నినాదాలు చేసే బీజేపీ.. మరోవైపు మహిళా కార్యకర్తలపై దాడులను ప్రోత్సహిస్తోందని ఆరోపించారు. మహిళలపై దాడికి ప్రయత్నించిన ఘటనను కేవలం రాజకీయ వివాదంగా చూడకూడదని, మహిళా సమాజంపై జరిగిన దాడిగా పరిగణించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ సిద్దిపేట జిల్లా అధ్యక్షురాలు ముద్దం లక్ష్మి, ఏఎంసీ వైస్ చైర్మన్ బుస్సా వంశీ, ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర కార్యదర్శి సనా, మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రజినీతో పాటు ఎన్ఎస్‌యూఐ సుధీర్, యూత్ కాంగ్రెస్ నాయకులు కరుణాకర్, రాజిరెడ్డి,చిన్న అజ్మత్, బైరి చింటూ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# హిందూ ధర్మ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి





### ఆధ్యాత్మిక వేత్త శ్రీశ్రీశ్రీ రాధా మనోహర్ దాస్ స్వామీజీ

**మోతీనగర్, అక్టోబర్ 8(ప్రభాత ఉదయం)**

హిందూ ధర్మ పరిరక్షణ, సనాతన సంప్రదాయాల ప్రచారం కోసం నిరంతరం కృషి చేస్తున్న ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త, అభయ హిందూ సేన వ్యవస్థాపకులు, ఆస్ట్రేలియా విక్టోరియా పార్లమెంటరీ 'జీవిత సాఫల్య పురస్కారం' గ్రహీత పరమ పూజ్య శ్రీశ్రీశ్రీ రాధా మనోహర్ దాస్ స్వామీజీకి అభినందన సభ ఘనంగా నిర్వహించారు. ఆస్ట్రేలియాలో ప్రతిష్ఠాత్మక పురస్కారం అందుకుని భారతదేశానికి తిరిగి వచ్చిన సందర్భంగా బుధవారం సాయంత్రం మోతీనగర్‌లోని శంకర్‌మఠంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ.. ప్రస్తుత సమాజంలో హిందూ ధర్మం, సనాతన సంప్రదాయాలు ఎదుర్కొంటున్న సవాళ్లపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ, ప్రతి ఒక్కరూ ధర్మం పట్ల చైతన్యంతో మెలగాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం స్వామీజీని ఘనంగా సన్మానించారు. చిన్నారులు ప్రదర్శించిన కూచిపూడి నాట్య ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది. శ్రీశ్రీశ్రీ రాధా మనోహర్ దాస్ స్వామీజీ మాట్లాడుతూ.. ప్రతి ఇంట్లో తప్పనిసరిగా భగవద్గీత, రామాయణాలను పఠించేలా పిల్లలను, కుటుంబ సభ్యులను ప్రోత్సహించాలని సూచించారు. వీటిని చదవడం ద్వారా జ్ఞానం పెరగడంతో పాటు ఇంట్లో చక్కటి వాతావరణం ఏర్పడుతుందని, పెద్దలను గౌరవించడం వంటి మంచి విలువలు అలవడతాయని అన్నారు. భగవద్గీత, రామాయణం మన మూలాలు, మన సంప్రదాయాలకు ప్రతీకలని, హిందూ ధర్మం ఎంతో గొప్పదని పేర్కొన్నారు. సనాతన ధర్మం గురించి ప్రపంచవ్యాప్తంగా ఎంతో మంది తెలుసుకుంటున్నప్పటికీ, మన దేశంలో ఇంకా మూఢనమ్మకాల ప్రభావం కొనసాగడం బాధాకరమని అన్నారు. ప్రతి ఒక్కరూ మేల్కొని హిందూ ధర్మం గొప్పతనాన్ని, సనాతన సంప్రదాయాల విశిష్టతను సమాజానికి తెలియజేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్‌నగర్ కాలనీకి చెందిన దండుగల మల్లేష్ భగవద్గీతపై రూపొందించిన షార్ట్‌ఫిల్మ్‌కు కేవలం రెండు వారాల్లోనే సుమారు 5,800 వ్యూస్ వచ్చినందుకు స్వామీజీ అభినందించారు. అనంతరం షార్ట్‌ఫిల్మ్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆధ్యాత్మిక వేత్తలు, ప్రవచనకర్తలు బెనరాస్ గురుజీ, వసంతలక్ష్మి, శిల్ప దీదీ, కరాటే కళ్యాణి, స్థానిక నాయకులు దండుగల మల్లేష్, రెడ్డిరాజు సునీల్, పసుపుల శివకుమార్, సి. సాయికుమార్ అడ్వకేట్ తదితరులు పాల్గొన్నారు.

### ఇండియా కూటమి నేతల

# అరెస్టులు అప్రజాస్వామికం

## ఓట్ల హక్కు, ప్రజాస్వామ్య పరిరక్షణకు కాంగ్రెస్ నిరంతర పోరాటం: ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

**భద్రాద్రి కొత్తగూడెం( మణుగూరు (అక్టోబర్ 08(ప్రభాత ఉదయం)**

ఓట్ల తొలగింపు, ఓట్ల చోరీ ఆరోపణలు, ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో జరుగుతున్న అక్రమాలు, అవకతవకలపై ప్రశ్నిస్తున్న ప్రతిపక్ష నాయకులను అరెస్టు చేయడాన్ని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు తీవ్రంగా ఖండించారు. మణుగూరు అంబేద్కర్ సెంటర్‌లో కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.ఢిల్లీలో ఎస్ ఐ ఆర్, ఓటర్ల జాబితా అంశాలపై నిరసన చేపట్టిన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ వాద్రాతో పాటు ఇండియా కూటమి ఎంపీలను పోలీసులు అదుపులోకి తీసుకున్న ఘటనపై ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల వ్యవస్థకు సంబంధించిన అంశాలపై ప్రశ్నిస్తూ ప్రజాస్వామ్య పద్ధతిలో శాంతియుతంగా నిరసన తెలుపుతున్న ప్రతిపక్ష నాయకులను అడ్డుకోవడం సరికాదన్నారు. ప్రశ్నించే హక్కును అణచలేరు "ఓట్లకు సంబంధించిన ఆరోపణలపై సమాధానం చెప్పాల్సిన కేంద్ర ప్రభుత్వం, ప్రశ్నిస్తున్న ప్రతిపక్ష నాయకులపై అణచివేతకు పాల్పడటం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధం. ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే హక్కును ఎవరూ అణచివేయలేరు" అని పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఓటు హక్కు ప్రతి పౌరుడి ప్రాథమిక ప్రజాస్వామ్య హక్కుల్లో ఒకటని, ఓట్లను కాపాడుకోవడం, ప్రజాస్వామ్యాన్ని





పరిరక్షించడం కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాడుతుందని తెలిపారు.

**సీఈసీ రాజీనామాకు డిమాండ్**

ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌పై ప్రతిపక్షాలు తీవ్ర ఆరోపణలు చేస్తూ ఆయన రాజీనామాను డిమాండ్ చేస్తున్న నేపథ్యంలో, పాయం వెంకటేశ్వర్లు కూడా సీఈసీ నైతిక బాధ్యత వహించి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. జ్ఞానేశ్ కుమార్ ప్రస్తుతం భారత ప్రధాన ఎన్నికల కమిషనర్‌గా కొనసాగుతున్నట్లు ఎన్నికల సంఘం అధికారిక వివరాలు పేర్కొంటున్నాయి. ఎస్ ఐ ఆర్ ప్రక్రియ, ఓటర్ల జాబితాలో మార్పులు, ఓట్ల తొలగింపుపై ప్రతిపక్షాలు లేవనెత్తుతున్న ప్రశ్నలకు ఎన్నికల సంఘం స్పష్టమైన సమాధానాలు ఇవ్వాలని ఆయన కోరారు. ఓటర్ల హక్కులను కాపాడే విషయంలో పారదర్శకత, జవాబుదారీతనం అవసరమని పేర్కొన్నారు. మణుగూరులో భారీగా కాంగ్రెస్ శ్రేణుల పాల్గొనడం

మణుగూరు అంబేద్కర్ సెంటర్‌లో నిర్వహించిన ధర్నాలో పినపాక నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ నాయకులు, వివిధ మండలాల అధ్యక్షులు, పార్టీ కార్యకర్తలు, సానుభూతిపరులు, మహిళా నాయకురాళ్లు, యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వ విధానాలకు, ఎస్ ఐ ఆర్ ప్రక్రియకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు. ఓటు హక్కు పరిరక్షణ, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ కోసం కాంగ్రెస్ శ్రేణులు ఐక్యంగా పోరాడాలని నాయకులు పిలుపునిచ్చారు. ఢిల్లీ పరిణామాలపై తాజా వార్తా నివేదికల ప్రకారం రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ వాద్రా సహా పలువురు ప్రతిపక్ష ఎంపీలను అక్టోబర్ 6--7 తేదీల్లో నిరసనల సందర్భంగా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.



స్వర్గీయ పర్వత రెడ్డి జగదీశ్వర్ రెడ్డి చిత్ర పటానికి నివాళ్ళు అర్పించిన ఏ పి జితేందర్ రెడ్డి

## స్వర్గీయ పర్వత రెడ్డి జగదీశ్వర్ రెడ్డి చిత్ర పటానికి నివాళ్ళు అర్పించిన తెలంగాణ రాష్ట్ర ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి క్రీడ వ్యవహారాల సలహాదారు ఒలంపిక్ రాష్ట్ర అధ్యక్షులు ఏపీ జితేందర్ రెడ్డి

**కొత్త కోట, అక్టోబర్ 8(ప్రభాత ఉదయం)**

కొత్త కోట మండలం లోని మిరాసీపల్లి కి చెందిన స్వర్గీయ పర్వత రెడ్డి జగదీశ్వర్ రెడ్డి దశదిన కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి క్రీడ వ్యవహారాల సలహాదారు ఒలంపిక్ రాష్ట్ర అధ్యక్షులు మాజీ పార్లమెంట్ ఫ్లోర్ లీడర్ ఏపీ జితేందర్ రెడ్డి హాజరయ్యారు. గురువారం మిరాసీపల్లి గ్రామంలోఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి క్రీడ వ్యవహారాల సలహాదారు ఒలంపిక్ రాష్ట్ర అధ్యక్షులు మాజీ పార్లమెంట్ ఫ్లోర్ లీడర్ ఏపీ జితేందర్ రెడ్డి స్వర్గీయ పర్వత రెడ్డి జగదీశ్వర్ రెడ్డి చిత్ర పటానికి నివాళ్ళు అర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చి వారికి మనోధైర్యం చెప్పారు. జగదీశ్వర్ రెడ్డి కుమారులకుపి నరేందర్ రెడ్డి ,పి ప్రవీణ్ రెడ్డి లకు , ఏపీ నరేందర్ రెడ్డి సీనియర్ నాయకులు యమ్ భీమ్ రెడ్డి , వి రాజేశ్వర్ రెడ్డి లు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.



## వివేకానందనగర్‌లో ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం

### బస్సులు, ఆటోల కోసం ప్రత్యేక నిలుపుదల ప్రాంతం ఏర్పాటు -- ఎమ్మెల్యే అరికపూడి గాంధీ

**కూకట్‌పల్లి, అక్టోబర్ 8 (ప్రభాత ఉదయం)**

ప్రజల రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, ట్రాఫిక్ సమస్యను పరిష్కరించే దిశగా చర్యలు చేపడుతున్నట్లు శేరిలింగంపల్లి ఎమ్మెల్యే, ప్రజా పద్దుల కమిటీ (పీఏసీ) చైర్మన్ అరికపూడి గాంధీ తెలిపారు. వివేకానందనగర్ ప్రధాన రహదారి నుంచి సర్వీస్ రోడ్డును ఎమ్మెల్యే అరికపూడి గాంధీ పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానికుల సౌకర్యార్థం ఆర్టీసీ బస్సులు నిలిచేలా ప్రత్యేక బస్సు నిలుపుదల ప్రాంతాన్ని ఏర్పాటు చేయడంతో పాటు, అవసరమైన మేరకు రహదారి విస్తరణ చేపట్టనున్నట్లు తెలిపారు. ప్రజలకు రవాణా సౌకర్యం మెరుగుపడేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.అదేవిధంగా వివేకానందనగర్ కాలనీ ప్రధాన ప్రవేశ ద్వారం వద్ద బస్సులు, ఆటోలు నిలిచిపోకుండా కొంత ముందుభాగంలోనే వాటి నిలుపుదల ప్రాంతాన్ని ఏర్పాటు చేయనున్నట్లు ఎమ్మెల్యే వివరించారు. దీంతో కాలనీ ప్రధాన ప్రవేశం వద్ద వాహనాలు నిలిచి ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా చూడవచ్చని తెలిపారు. ప్రయాణికులకు సౌకర్యం కల్పించడంతో పాటు వాహనాల రాకపోకలు సాఫీగా సాగేలా ప్రణాళిక రూపొందిస్తున్నట్లు చెప్పారు. ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి, వాటి పరిష్కారానికి రాజీ లేకుండా కృషి చేస్తూ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్న ఎమ్మెల్యే అరికపూడి గాంధీకి రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు జనంపల్లి పురంధర్ రెడ్డి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని రహదారులు, రవాణా సౌకర్యాల మెరుగుదలకు చర్యలు తీసుకోవడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు జనంపల్లి పురంధర్ రెడ్డి, కమిటీ సభ్యులు జి. నర్సింగ్‌రావు, లక్ష్మీనారాయణ, సూర్యనారాయణ, జి. ప్రసాద్, సి.కె. రెడ్డి, కె.వి. రావు తదితరులు పాల్గొన్నారు.



## అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ విద్యార్థులు రాష్ట్రస్థాయి ఫుట్బాల్ పోటీలకు ఎంపిక

**ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 8 (ప్రభాత ఉదయం):**

అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో ఏర్పాటు చేసినటువంటి ప్రత్యేక అభినందన సభకు ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులను అభినందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలను వార్షిక ప్రణాళికలో భాగం చేయాలని తద్వారా విద్యార్థులకు ఉత్సాహం కలుగుతుందని విజయం సాధించడానికి సైతం ఆసక్తిని ప్రదర్శిస్తారని ఈ క్రీడకు ప్రపంచవ్యాప్తంగా చాలా క్రేజ్ ఉన్న క్రీడలలో ఫుట్బాల్ ఒకటని ఈ క్రీడను ఆడడం ద్వారా శారీరకంగా ,మానసికంగా దృఢంగా ఉంటారని చెప్పారు అల్ఫోర్స్ విద్యా సంస్థల్లో క్రీడలకు సైతం ప్రాముఖ్యత ఇవ్వడం జరుగుతుందని తద్వారా విద్యార్థులకు చదువుకోవడానికి చాలా ఆసక్తి పెరుగుతుందని వారు అభిప్రాయపడ్డారు.నిర్ణీత సమయంలో ఎక్కువ గోల్స్ చేసిన జట్టు విజేతగా నిలుస్తుందని, ఫుట్‌బాల్ ఆట శారీరక దృఢత్వం, వేగం, సమన్వయం, ఏకాగ్రత, క్రమశిక్షణ, జట్టు భావనను పెంపొందిస్తుందని,ప్రపంచవ్యాప్తంగా అత్యంత ప్రతిష్ఠాత్మకమైన ఫుట్‌బాల్ పోటీ ఫిఫా ప్రపంచ కప్ .అని అన్నారు పిల్లలు ఫుట్‌బాల్ ఆడటం ద్వారా ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవడంతో పాటు టీమ్‌వర్క్ ,నాయకత్వ లక్షణాలను అభివృద్ధి చేసుకోవచ్చని వారు చెప్పారు. ఫుట్బాల్ యొక్క ప్రాముఖ్యతను దృష్టిలో పెట్టుకొని ఇటీవల కాలంలో గోదావరిఖనిలోని సింగరేణి స్టేడియంలో నిర్వహించినటువంటి ఎస్జీఎఫ్ జోనల్ స్థాయి ఫుట్బాల్ ఛాంపియన్షిప్ పోటీలలో అద్భుత ప్రదర్శన కనబర్చిన ఎం.ఆరాధ్యా రెడ్డి, 9వ తరగతి, డి.సంఫిత, 8వ తరగతి, ఈ.గ్రేసి, 8వ తరగతి పి.అనుమ్, 10వ తరగతి ముక్రమ్ - 10వ తరగతి బి.కరన్దీప్ - 10వ తరగతి టి. నిశ్చల్-10వ తరగతి కే.ఋషికేష్ - 9వ తరగతి ఈ నెల 12, 13 , 14 హైదరాబాద్ లోని ఒక ప్రైవేట్ స్కూల్లో నిర్వహించబోయే రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనరని చెప్పారు రాష్ట్రస్థాయి పోటీలలోనూ అద్భుతమైన ప్రదర్శన కనబర్చి జాతీయస్థాయి పోటీలకు ఎంపిక కావాలని ఆకాంక్షిస్తూ విజేతలందరికీ పుష్పగుచ్ఛాలను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



## ఇంజనీర్ కోల అన్నారెడ్డికి ఘన సన్మానం

**ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 8 (ప్రభాత ఉదయం):**

ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ, కరీంనగర్ జిల్లా కార్యవర్గ సభ్యుడిగా ఎన్నికైన ఇంజనీర్ కోల అన్నారెడ్డి ని అభినందిస్తూ శ్రీపురం కాలనీ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యం లో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో శ్రీపురం కాలనీ అద్యక్షుడు కర్నె రాజమౌళి, చిందం శ్రీనివాస్, మదాసు రామారావు, నల్ల రాజయ్య, చిపిరి శెట్టి సత్యనారాయణ , కోరుకంటి ప్రభాకర్ రావు, వానమామములై గీత వాసు, భాష్యం విజయసారథీ, ఇంజనీర్ లక్ష్మణ రావు, ఉమా, రమా గార్లు పాల్గొన్నారు. కొప్పుల ఈశ్వర్, జోగినిపెల్లి రవీందర్ రావు, బల్మూరి రామచందర్ రావు అభినందనలు తెలియజేశారు.



## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రపంచ దృష్టి దినోత్సవ వేడుకలు

**ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 8 (ప్రభాత ఉదయం):**

సమాజంలోని నిరుపేద మరియు అణగారిన వర్గాలకు నాణ్యమైన కంటి సంరక్షణ సేవలను అందించాలనే తమ నిబద్ధతను పునరుద్ఘాటిస్తూ, కరీంనగర్ లయన్స్ క్లబ్ వారు రేకుర్తిలోని డాక్టర్ భాస్కర్ మాడేకర్ ఛారిటబుల్ కంటి ఆసుపత్రిలో ప్రపంచ దృష్టి దినోత్సవాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు మైదం శివకాంత్ పటేల్, కార్యదర్శి బట్టు వినోద్ పటేల్, కోశాధికారి మేతుకు కె. చైతన్య . కంటి ఆసుపత్రి ఛైర్మన్ ప్రకాష్ హోల్లా, కోల అన్నారెడ్డి ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది చింతల ప్రభాకర్, రాజు పాల్గొని, నివారించదగిన దృష్టి నష్టాన్ని అరికట్టడానికి క్రమం తప్పని కంటి పరీక్షలు, కంటి వ్యాధులను ముందుగానే గుర్తించడం సకాలంలో చికిత్స తీసుకోవడం యొక్క ప్రాముఖ్యతను వివరించారు.డాక్టర్ భాస్కర్ మాడేకర్ ఛారిటబుల్ కంటి ఆసుపత్రి, కరీంనగర్ లయన్స్ క్లబ్ యొక్క ఒక శాశ్వత ప్రాజెక్ట్. ఇది ఏడాది పొడవునా నిరుపేద ప్రజలకు సేవ చేయడానికి అంకితమై ఉంది. ఈ ఆసుపత్రి, సమాజంలోని అర్హులైన సభ్యులకు కంటి పరీక్షలు చికిత్సతో సహా ఉచిత కంటి సంరక్షణ సేవలను అందిస్తుంది.క్లబ్ సభ్యులు వైద్యులు, ఆసుపత్రి సిబ్బంది యొక్క అంకితభావంతో కూడిన సేవలను ప్రశంసించారు కంటి సంరక్షణ సేవలను బలోపేతం చేయడానికి, ప్రజలలో కంటి ఆరోగ్యంపై మరింత అవగాహన కల్పించడానికి తమ నిబద్ధతను పునరుద్ఘాటించారు.



## సూర్య నగర్ కిట్టీ పార్టీ ఆధ్వర్యంలో దాండియా , బతుకమ్మ వేడుకలు

**ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 8 (ప్రభాత ఉదయం):**

మున్సిపల్ పార్క్ మైదానంలో 'కిట్టీ పార్టీ' బృందం ఆధ్వర్యంలో బతుకమ్మ, దండియా, 'ఎంగిలి పువ్వుల బతుకమ్మ' వంటి వేడుకలను అత్యంత ఆనందంగా, ఉత్సాహంగా నిర్వహించారు. బతుకమ్మ, దండియాలు సంస్కృతి, సంప్రదాయాలకు నిజమైన ప్రతిరూపాలని నిర్వాహకులు చెప్పారు; బతుకమ్మను అధికారిక రాష్ట్ర పండుగగా గుర్తించారని, ఇది గ్రామీణ ప్రాంతాల్లో తన వైభవాన్ని ఏమాత్రం తగ్గించుకోకుండా ఉత్సాహభరితంగా, ఉల్లాసంగా కొనసాగుతుందని వారు పేర్కొన్నారు. జానపద గీతాలు, కోలాటం ప్రదర్శనలు తెలంగాణ ప్రజల జీవన విధానాలను ఎలా ప్రతిబింబిస్తాయో వారు వివరించారు. సాంప్రదాయ దుస్తులు ధరించిన మహిళలు రంగురంగుల స్థానిక పువ్వులతో బతుకమ్మను ఎంత అందంగా అలంకరిస్తారో వర్ణించారు. ఈ కార్యక్రమం కోసం, వివిధ భావనల ఆధారంగా అద్భుతంగా అలంకరించిన బతుకమ్మలను ప్రదర్శించారు. , తమ కోలాటం ప్రదర్శనలతో వేడుకలకు మరింత శోభను చేకూర్చారు. మిరుమిట్లు గొలిపే దీపాల వెలుగుల మధ్య జరిగిన అద్భుతమైన వేడుకగా ప్రశంసలు అందుకుంది. ఈ కార్యక్రమంలో కిట్టీ పార్టీ బృందం,కాలని వాసులు, ఇతరులు పాల్గొన్నారు.




## కూకట్ పల్లి ఆర్టీసీ డిపోలో ఎన్నికలపై చర్చ

### కార్మిక సంక్షేమమే లక్ష్యంగా కూటమి గెలుపునకు కృషి చేయాలని పిలుపు

**కూకట్ పల్లి, అక్టోబర్ 8 (ప్రభాత ఉదయం)**

కూకట్ పల్లి ఆర్టీసీ డిపో గౌరవ అధ్యక్షులు డాక్టర్ పి. నాగిరెడ్డి, భరత్ నగర్ కాలనీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మామిళ్ల వెంకటేష్ యాదవ్ లు డిపోలో రేపు ఉదయం జరిగే ఎన్నికల గురించి స్థానిక డిపో కమిటీ సభ్యులతో చర్చించారు. ప్రతి ఒక్కరూ పాల్గొని ప్రతి ఓటరు ముఖ్యమని, ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత కార్మికులకు సంక్షేమ పథకాలతో పాటు ఆర్టీసీని, కార్మికులను కాపాడుకున్న విషయాన్ని ప్రతి ఓటరుకు వివరించి కూటమి గెలుపు కోసం ప్రచారం చేస్తూ అందరిని కలుపుకొని ముందుకు సాగాలని సూచించారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా అధికారుల సహకారం తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిపో కమిటీ సభ్యులు అశోక్, శివ ముదిరాజు, ఉపేందర్ యాదవ్, రామ్ రెడ్డి, లక్ష్మి, సత్తెమ్మ, ఉమ తదితరులు పాల్గొన్నారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: MEKALA DAMODAR REDDY. "RNI. Title- Code: TELTEL12231**. Cell:9391089608